A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 44 శుక్రవారం 11 08-2023 ఆగస్టు పేజీలు 4. వెల :4 /

## అసెంబ్లీలో జయలలిత చీర లాగితే..

# డీఎంకే ఎమ్మెల్యేలు నవ్వారు

### - నిర్మలా సీతారామన్



తమిళనాడు అసెంబ్లీలో మాజీ సీఎం జయలలితకు జరిగిన ఘోర అవమానాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తావించారు. మణిపూర్ లో మహిళల పట్ల జరిగిన అరాచక ఘటనల నేపథ్యంలో కేంద్ర సర్కారు విఫలమైందంటూ కాంగ్రెస్ తోపాటు దాని మిత్ర పక్షాలు అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టడం తెలిసిందే. దీనిపై లోక్ సభలో నిర్వహిస్తున్న చర్చలో భాగంగా మంత్రి సీతారామన్ మాట్లాడారు. “మహిళ అన్ని చోట్ల బాధితురాలిగా ఉంటుందన్న దాన్ని నేను అంగీకరిస్తాను. మణిపూర్, ఢిల్లీ, రాజస్తాన్ ఘటనలను సీరియస్ గా తీసుకోవాల్సిందే. కానీ రాజకీయాలు చేయకూడదు. తమిళనాడు అసెంబ్లీలో 1989 మార్చి 25న జరిగిన ఒక సంఘటన గురించి నేను ఈ సభ మొత్తానికి గుర్తు చేయాలని అనుకుంటున్నాను. అప్పుడు జయలలిత సీఎంగా లేరు. ఆమె సభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. తమిళనాడు అసెంబ్లీలో జయలలిత చీర లాగారు. డీఎంకే సభ్యులు ఆమె పట్ల హేళనగా నవ్వారు. జయలలితను డీఎంకే మరిచిపోయిందా? మీరు ఆమె చీరను లాగేశారు. ఆమెను కించపరిచారు. తాను ముఖ్యమంత్రి అయ్యే వరకు తిరిగి సభకు రాకూడదని ఆమె ఆ రోజు తీర్మానించుకున్నారు. రెండేళ్ల తర్వాత సీఎంగా ఆమె సభలో అడుగుపెట్టారు” అని నిర్మలా సీతారామన్ అవిశ్వాసానికి మద్దతు పలికిన పార్టీల్లో ఒకటైన డీఎంకే తీరుని ఏకిపారేశారు. అసెంబ్లీలో జయలలితను అవమానిస్తుంటే చూస్తూ ఎలా ఉన్నారంటూ డీఎంకే ఎంపీ కనిమొళిని మంత్రి నిలదీశారు.

## భాగ్యనగరం విశ్వనగరంగా మారాలంటే

# మెట్రో విస్తరణ అవసరం: కేటీఆర్

- హైదరాబాద్ భవిష్యత్తు కోసం మెట్రో విస్తరణ చేపట్టాల్సి ఉందన్న మంత్రి
- నగరంలో రద్దీ, కాలుష్యం తగ్గాలంటే విస్తరణ అవసరమని వ్యాఖ్య
- మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్ కోసం భూములు గుర్తించాలని సూచన



హైదరాబాద్ భవిష్యత్తు కోసం మెట్రో విస్తరణ చేపట్టాల్సిన అవసరముందని మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం మెట్రో రైల్ మాస్టర్ ప్లాన్‌పై మెట్రో రైల్ భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎయిర్ పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... హైదరాబాద్ భవిష్యత్తు కోసం భారీగా మెట్రో విస్తరణ అవసరమన్నారు. నగరంలో రద్దీ, కాలుష్యం తగ్గాలంటే, భాగ్యనగరం విశ్వనగరంగా మారాలంటే, ప్రజా రవాణా బలోపేతం కావాలంటే విస్తరణ అవసరమన్నారు. మెట్రో విస్తరణకు కావాల్సిన పనులు వేగంగా చేయాలని అధికారులకు సూచించారు. 48 ఎకరాల భూమిని మెట్రో డిపో కోసం అప్పగించాలని ఆదేశించారు. మరిన్ని కోచ్‌లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఫీడర్ సేవలను మెరుగుపరచడంతో పాటు ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చేయాలన్నారు. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల కోసం ఇప్పటికే ఉన్న, ప్రతిపాదిత మెట్రో స్టేషన్‌లకు సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన

# మాజీ మంత్రి పడాల అరుణ

మాజీ మంత్రి పడాల అరుణ జనసేనలో చేరారు. జనసేనాని పవన్ కల్యాణ్ సమక్షంలో ఆమె జనసేన తీర్థం పుచ్చుకున్నారు. మూడో విడత వారాహి యాత్ర కోసం విశాఖకు పవన్ వెళ్లిన సంగతి తెలిసిందే. విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి ఆయన దసపల్లా హోటల్ కు వెళ్లారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో పడాల అరుణ జనసేనలో చేరారు. గజపతినగరం నుంచి పడాల అరుణ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1989, 1994, 2004 ఎన్నికల్లో టీడీపీ తరపున గెలుపొందారు. 2009 ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. చంద్రబాబు హయాంలో మంత్రిగా కూడా పని చేశారు. అయితే పార్టీలో తనకు ప్రాధాన్యత లభించడం లేదంటూ రెండేళ్ల క్రితం ఆమె టీడీపీకి రాజీనామా చేశారు. కొన్ని రోజుల క్రితం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్ ను అరుణ కలిశారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి పవన్ కల్యాణ్ నాయకత్వం అవసరమని చెప్పారు. ఈ కారణం వల్లే తాను జనసేనలో చేరానని అన్నారు. యువతకు మేలు చేసే పవన్ నిర్ణయాలు, ఆలోచనలు తనకు నచ్చాయని చెప్పారు.



## ఈ పాపం అంతా జగన్ ప్రభుత్వానిదే: పురందేశ్వరి

- సర్పంచ్‌లు అప్పులు తెచ్చి పనులు చేస్తున్నారన్న ఏపీ బీజేపీ చీఫ్
- పంచాయతీరాజ్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేస్తోందని ఆగ్రహం
- అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన




రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు అప్పులు తెచ్చి మరీ గ్రామాలలో పనులు చేస్తున్నారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆర్థిక సంఘం నిధులను మళ్లించి పంచాయతీరాజ్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేస్తోందంటూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో బీజేపీ నిరసన, ధర్నా చేపట్టింది. పురందేశ్వరి ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేస్తున్న సర్పంచ్‌లు, ఆ అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.బిల్లులు చెల్లించకపోవడంతో గ్రామాల్లో పనులు చేపట్టిన చిన్న చిన్న కాంట్రాక్టర్లు కూడా ప్రాణాలు తీసుకుంటున్నారన్నారు. ఈ పాపం అంతా జగన్ ప్రభుత్వానిదే అని ఆరోపించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలపై మాట్లాడే ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడైనా సర్పంచ్‌ల గురించి మాట్లాడారా? అని ప్రశ్నించారు. సర్పంచ్‌ల వ్యవస్థను అవమానిస్తున్నారన్నారు.

## ఏపీ, బెంగాల్ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు

# ఒక్క ఎంపీ కూడా లేరు

### - : ప్రధాని మోదీ



పార్లమెంటులో విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోదీ లోక్ సభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. యూపీఏ అనేది ముగిసిన అధ్యాయం అని, ఇప్పుడు ఇండియా పేరిట కూటమి ఏర్పాటు చేసుకోవడం మూలనబడ్డ బండికి రంగు వేయడం వంటిదేనని ఎద్దేవా చేశారు. ఎన్ని రంగులు వేసినా, పైపూతలు పూసినా బండి నడవదు కదా? అని వ్యంగ్యం ప్రదర్శించారు.

మిమ్మల్ని గెలిపించకపోవడం ప్రజల తప్పు కాదు... మీరు చేసుకున్న కర్మ అని విమర్శించారు. తమిళనాడు, త్రిపుర, ఒడిశా, నాగాలాండ్, తమిళనాడు రాష్ట్రాల్లో గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ గెలిచిందే లేదు... వాళ్లకు అక్కడ ఓటమి తప్ప మరో ఫలితం కనిపించడంలేదని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అయితే కాంగ్రెస్ కు ఒక్క ఎంపీ కూడా లేరని హేళన చేశారు. ఇక, ఇటీవల ఇండియా కూటమి ఏర్పాటుపైనా మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. “ఇటీవల మీరు బెంగళూరులో యూపీఏకి కర్మకాండలు నిర్వహించారు. కర్మకాండలను కూడా మీరు పండుగలా చేసుకున్నారు. %చీణూ%కి రెండు %×%లు అదనంగా చేర్చి %×చీణ×ూ% పేరుతో మళ్లీ 16 పార్టీలే ఏకతాటిపైకి వచ్చారు. %×చీణ×ూ% లోని ఒక %×% 16 పార్టీల అహంకారానికి సూచిక. మరో %×% ఒక ప్రధాన కుటుంబం అహంకారానికి సూచిక. కొత్తగా ఎన్ని జట్లు కట్టినా ఓటమి తప్పదు... ఇది ఖాయం చేసుకోండి. మీ కూటమిలోనే భారత్ అస్తిత్వాన్ని ప్రశ్నించేవాళ్లు ఉన్నారు. అలాంటి వాళ్లతో బండి కదులుతుందా? ఒక పెద్ద పేరుతో దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించారు... వారి పని మాత్రం ఎక్కడా కనిపించదు. ఆసుపత్రుల పేర్లు, క్రీడల అవార్డుల పేర్లు, రహదారుల పేర్లు అన్నింటికీ వారి పేర్లే పెట్టుకుంటారు. ఆసుపత్రికి వారి పేరు ఉంటుంది కానీ చికిత్స మాత్రం దొరకదు. రహదారులకు పేర్లు పెట్టుకుంటారు కానీ, కొత్తవాటి నిర్మాణం గురించి ఆలోచించరు. వారి పేరుతో అవార్డులు ఉంటాయి కానీ, క్రీడాకారులకు మాత్రం ప్రోత్సాహం ఉండదు. ఆ కుటుంబ వ్యవహార శైలి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా ఉంటుంది. ఆ కుటుంబం గురించి, వారి అహంకారం గురించి చెప్పాలంటే చాంతాడంత ఉంది. మూడు రంగుల జాతీయ జెండాను కాంగ్రెస్ తన జెండాగా మార్చుకుంది. ఇతరుల కష్టాలను, విజయాలను తమ ఖాతాలో వేసుకోవడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య. 1920 నుంచి జరుగుతోంది ఇదే. ఎన్నికల గుర్తులను కూడా ఎప్పటికప్పుడు మార్చుకుంటూ వచ్చింది. ఇది ఇండియా కూటమి కాదు, అహంకార కూటమి. ఆ కూటమిలో ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి కావాలనుకునేవారే. 21 రాష్ట్రాల్లో ఈ కూటమిలోని పార్టీల మధ్య సంబంధాలు ఒక్కో చోట ఒక్కో రకంగా ఉంటాయి. అక్కడ కొట్లాడుకుంటారు... ఇక్కడికి వచ్చి కలిసిపోతారు. పశ్చిమ బెంగాల్, కేరళలో కాంగ్రెస్ వర్గీయులు, కమ్యూనిస్టులు పరస్పరం దాడులు చేసుకుంటారు... ఇక్కడికి వచ్చి చేతులు కలుపుతారు. మీ చర్యలను, మీ చేష్టలను దేశమంతా గమనిస్తోంది. మీరు చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారు” అంటూ ప్రధాని మోదీ ప్రసంగం కొనసాగింది.

# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే

# చర్యలు తప్పవని హెచ్చరిక.

## -భారీ శబ్ద కాలుష్యానికి కారణమైన 35 ద్విచక్ర వాహనాలు సీజ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 10:
భారీ శబ్దాలు చేసేలా సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధిస్తామని నంద్యాల ట్రాఫిక్ సి.ఐ షేక్ ఇస్మాయిల్ హెచ్చరించారు. నంద్యాల జిల్లా ఎస్పీ రెడ్డి ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మరియు నంద్యాల డిఎస్పి సి. మహేశ్వర రెడ్డి పర్యవేక్షణలో నంద్యాల ట్రాఫిక్ సి.ఐ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇప్పటి వరకు 35 బుల్లెట్ వాహనాలను అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లుతోపాటు సీజ్ చేశారు.కంపెనీ సైలెన్సర్లు మార్పించినారు. ఎక్కువ శబ్దం చేయు బుల్లెట్ వాహనాల వలన వయసు పై బడినవారు, హార్ట్ పేషంట్స్,చాలా ఇబ్బందులకు గురియావుచున్నారు. కావున ఎక్కువ శబ్దము చేయు సైలెన్సర్లు ఎవరైనా తమ బుల్లెట్ లకు గాని మరి ఏ ఇతర వాహనాలకు గానీ ఏర్పాటు చేసుకున్నట్లైయతే స్వచ్ఛందముగా మార్చుకొని తక్కువ శబ్దము వచ్చే సైలెన్సర్లును తమ వాహనాలకు ఏర్పాటు చేసుకోవాలి. ఒక వేల పోలీసుల తనిఖీలో ఎక్కువ శబ్దము చేయు సైలెన్సర్లను పట్టుకున్నయెడల ఎం వి యాక్ట్ మేరకు భారీ జరిమానా విదించడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు వాడే వాహనాల సైలెన్సర్లపై నిఘా వేసి కౌన్సిలింగ్ చేసి శబ్ద కాలుష్య వలన కలుగు దుష్పరిణామాలను వివరించి పోలీసు వారికి సహకరించాలని కోరడమైనది.



# కనీసం వేతనాల అమలు కై రాష్ట్ర సదస్సు..



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 10:
ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ అసోసియేషన్ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ వర్కర్స్ కి కనీస వేతనాలు అమలు చేయాలని ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి తెలంగాణ కన్నా వెయ్యి రూపాయల అదనంగా వేతనం ఇస్తానని హామీని తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఉద్యోగ భద్రత పని భారం తగ్గింపుకై ఆగస్టు 27వ తేదీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో అంగన్వాడి సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఆ సదస్సు జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సుగుణమ్మ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ లు పిలుపునిచ్చారు.. శుక్రవారం స్థానిక ఆళ్లగడ్డ మండలంలో నియోజకవర్గం సమావేశం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వచ్చాక కార్మికులపై పని భారం విపరీతంగా పెరిగిందని అదనపు శ్రమ, మానసిక ఒత్తిడి, రాజకీయ వేధింపులు, ఇతరుల పెత్తనం చెలరేగిపోయిందని అంగన్వాడీలను చులకనగా చూస్తున్నారని వారు అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని వీరిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సెలవులు గ్రాడ్యుటీ,పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, 62 ఏళ్ల వయసు అమలు చేయాలన్నారు. మినీ వ్యవస్థను రద్దుచేసి నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని ఐసిడిఎస్ను ప్రభుత్వమే బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇంకా అనేక సమస్యలతో కార్మికుల సతమతమవుతున్నారని ఈ సమస్యల పరిష్కార సాధనే దేయంగా ఐక్య పోరాటాలతో ముందుకెళ్లాలని కోరుతూ నిర్వహించే ఈ సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఏఐటియుసి కార్యదర్శి భాస్కరు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నియోజకవర్గ నాయకులు చంద్రకళ,వసుంధర దేవి, తిరుపాలమ్మ,పద్మ,సీత మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఆళ్లగడ్డ ప్రాజెక్టు నూతన కమిటీ ఎన్నికనూతన ప్రాజెక్టు అధ్యక్షులుగా సీత మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా చంద్రకళ, కోశాధికారిగా తిరుపాలమ్మ, ఆఫీస్ బేరర్స్ గా బీబీ, ఇందుమతి, సుమల, రాజేశ్వరి పద్మావతి,వహీదా సలహాదారులు గా వసుందర దేవి. గౌరవాధ్యక్షులుగా భాస్కర్ ఎన్ను కున్నారు.

# డిగ్రీ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమము

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 10:
నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.. జ్యోతి ప్రజ్వలనతో ప్రార్థన గీతముతో కార్యక్రమం మొదలయింది.ఈ విద్యా సంవత్సరం నుండి నూతన విద్యా విధానము అమలులోకి రావడంతో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం కోసము ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, అంతేకాక ఈ కళాశాలల్లో చేరే విద్యార్థులకు కళాశాలలో ఉన్న సదుపాయాల గురించి, అటానమస్ ప్రాధాన్యత, సెమిస్టర్ ప్రాధాన్యత, మైనర్ మేజర్ సబ్జెక్టుల ఎంపిక మొదలైన అంశాలు పట్ల విద్యార్థులకు సంపూర్ణమైన అవగాహన కలిగించడం కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా కళాశాల దినదినాభివృద్ధితో నంద్యాల పట్టణంలోనే ప్రముఖమైన కళాశాలగా ఎదుగుతూ ఎన్నో అవంతరాలను అవలీలగా అధికమించామని అన్నారు విద్యతో పాటు కారికులర్ కార్యక్రమాలు, ఎక్స్ట్రా కరీకులర్, కోకరికులర్ ఆక్టివిటీస్ లో విద్యార్థులు పాలుపంచుకోవాలని ,వ్యక్తిత్వ నిర్మాణంలో క్రమశిక్షణలో విద్యార్థులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కళాశాలకు రోజు రావాలని హాజరు శాతంపై దృష్టినీ కేంద్రీకరించాలని లైబ్రరీ వంటివి ఉపయోగించుకోవాలని, కళాశాలలో ఉన్న స్పోర్ట్స్ గ్రౌండ్, ఇండోర్ స్టేడియం, షూటింగ్ స్టేడియం, బాయ్స్ గర్ల్స్ హాస్టల్ ఇలాంటి ఎన్నో సదుపాయాలు విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకున్నప్పుడు తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యానికి అధ్యాపకులకు మంచి పేరును తీసుకుని వచ్చినవారు అవుతారని, ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అంత గొప్పవారుగా ఎదగాలని ఎన్సిసి ఎన్ఎస్ఎస్ స్పోర్ట్స్ మొదలైన వాటిలో అవకాశం ఉన్నప్పుడు చేరి సద్వినియోగం చేసుకోవాలని సర్వీస్ ఆక్టివిటీస్ లో పాలుపంచుకోవాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏవైనా సందేహాలు ఉంటే మీకు అధ్యాపకులు, ప్రిన్సిపల్ అందరూ అందుబాటులో ఉంటారని వారిని అడిగి సంతోషంగా మీరు ముందుకు వెళ్లాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డాక్టర్ రామకృష్ణారెడ్డి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులో నూతన విద్యా విధానం లోని మైనర్ మేజర్ సబ్జెక్టుల వివరాలను డాక్టర్ సురేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు అలాగే ఎన్ఎస్ఎస్ ఎన్సిసి అంశాలను ప్రోగ్రాం ఆఫీసర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్లో చేర్పించడానికి మక్కువ చూపించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా చేరే విద్యార్థులు వారి తల్లిదండ్రులు, కళాశాల పీజీ మరియు డిగ్రీ అధ్యాపకులు పాల్గొన్నారు. జాతీయగీతంతో కార్యక్రమం ముగిసింది.




## రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు నిత్యావసర సామాగ్రి పంపిణీ.




ఆంధ్రప్రదేశ్ నంద్యాల ఆగస్టు 10:
విద్యా, వైద్యానికి సంబంధించి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపిన రోటరీ క్లబ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరినంద్యాల మండలం బిల్లాలాపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నిత్యావసర సామగ్రిని అయిన స్టీల్ ప్లేట్లు, వాటర్ క్యాన్లు రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు రాధిక, మధుసూదన్ దంపతుల సహాయ సహకారాలతో అందజేయడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షుడు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా విద్య, వైద్యానికి సంబంధించిన సహాయక సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామని తెలిపారు. క్లబ్ సభ్యులు రాధిక, మధుసుధన్ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వారికి అవసరమైన సామాగ్రినీ అందజేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.

## మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత శంకరంబాడి సుందరాచారి సేవలు చిరస్మరణీయం.



ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 10:
సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మ ద్ రఫిఆగష్టు 10 న మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతి సందర్భంగాడోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలవేసి ఘణంగా నివాళులు అర్పించారు.వారిని స్మరించుకున్నారుఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

# ఈ పంట నమోదు కార్యక్రమం మొదలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 10:
నంద్యాల మండలములోని చాపిరేవుల గ్రామములో మండల వ్యవసాయ ఆదికారి, ప్రసాద రావు చాపిరేవుల విఏఏ మరియు ఏఈఓ లతొ కలసి ఖరిఫ్ 2023 కాలానికి ఈ-పంట నమోదు కార్యక్రమము ఈ రోజు నుండి మొదలు కావడముతో, పంట నమోదు ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగినది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నంద్యాల మండలములో 7665 హెక్టర్ లు సాదారణ విస్తీర్ణము కాగా ఇప్పటి వరకు 766 హెక్టార్లు వరి, మొక్కజొన్న, కంది, మిరప మరియు మినుము పంటలు సాగు చేసారు. రైతులు ప్రతి ఒక్కరు ఈ-పంట నమోదు చేయించుకోవాలని మరియు పంటల నమోదు చేసేటపుడు వాస్తవ నీటి ఆదారమును మరియు వాస్తవ కౌలుదారులను మాత్రమే నమోదు చేయాలని రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని హెచ్చరించారు.
ఈ-పంట నమోదు వలన కలుగు ప్రయోజనాలు:
1.పంటల రుణాలు
2.పంట నష్ట పరిహారము
3.ఉచిత పంటల భీమా
4.ప్రభుత్వము ద్వారా లబించే పంటల మద్దతు ధర లు అందుతాయని తెలియజేయదమైనది.

# కలెక్టర్‌కు మెమోరండం అందచేసిన గోపాల మిత్రులు

:కామారెడ్డి
కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోపాల మిత్రులను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని కామారెడ్డి జిల్లా గోపాలమిత్రులు గురువారం జిల్లా కలెక్టర్ అయినటువంటి జితేష్ వి పాటిల్ గారికి, మరియు పశుసంవర్ధక శాఖ అధికారికి మెమోరాండం అందజేయడం జరిగింది.




## తహాశీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పండరీ

ఝరాసంగం) నూతనంగా ఝరాసంగం మండలానికి తహాశీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సంజీవ రావు తహాశీల్దార్ కు ఈదుల పల్లి గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు మల్కాపురం పండరీ తహాశీల్దార్ కు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాల తో సత్కరించారు అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగానూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సంజీవ రావు మాట్లాడుతూ మండల అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఆయన తో పాటు తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా కార్యదర్శి మల్కాపురం సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దివాళా తీసిన వైసిపి ని గద్దె దించండి.- భూమా



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 10:
మీ భవిష్యత్తు గ్యారంటీ ఇచ్చే టిడిపిని గెలిపించండి..భూమా
రాష్ట్రాన్ని దివాళా తీసిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించి మీ భవిష్యత్తు కు గ్యారెంటీ ఇచ్చే తెలుగు దేశం పార్టీని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.
రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నంద్యాల మండలం శివరామ పురం, %దీ% శివరామ పురం, గ్రామంలో మాజీ ఎమ్మెల్యే భూమా భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న భూమా కు తెలుగు దేశం కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు...
అనంతరం మీ భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో వున్న బ్యానర్ తో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తామని మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ 18ఏళ్లు నిండిన ప్రతి మహిళకు అకౌంట్ లో నెలకు 15వందలు ప్రతి ఇంట్లో స్కూల్ కి వెళ్ళే చిన్నారులకు ఏడాదికి 18వేలు,రైతన్నలకు ఏడాదికి 20వేలు ఇస్తామన్నారు జగన్ చెబుతున్న నవరత్నాలు ఒట్టి భుటకం అని ఇచ్చిన హామీలు మొక్కుబడిగా కేవలం 20శాతం ప్రజలకు మాత్రమే అందిస్తున్నారు అన్నారు...జగన్ పాలనలో పేదోడి పరిస్తితి దారుణంగా వుందని భూమా ఆవేదన వ్యక్తం చేశారు..
రాబోయే ది తెలుగుదేశం ప్రభుత్వం అని 2024ఎన్నికలలో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని భూమా పిలుపు ఇచ్చారు..కార్యక్రమంలో గురునాధ రెడ్డి, చిలుకూరి రవి, ప్రదీప కుమార్ రెడ్డి, జమాల్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు ఉదయం పోతిరెడ్డిపాడు నుంచి

# సాగునీటి విడుదల



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 10:
ఆగస్టు 11వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి రైతులకు సాగు నీరు విడుదల చేస్తున్నామని గేట్లు ఎత్తే శుభకార్యానికి పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రైతుల కల నెరవేర నుంది.రేపు ఉదయం అనగా శుక్రవారం 9గంటలకు పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తి ఎస్సార్ బీసీ లోకి విడుదల చేసేందుకు అధికారులు ముహూర్తం నిర్ణయించారు. బానక చర్ల క్రాస్ వద్ద నుండి వెలుగోడు రిజర్వాయర్, కూందూ, కేసీ కెనాల్, ఎస్సార్ బీసీ కాల్వలకు మల్లిస్తారు . నీటి విడుదల త్వరగా అయ్యేందుకు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తీవ్రంగా కృషి చేసిన సంగతి రైతు సోదరలకు విదితమే.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా విడుదల చేసిన ప్రకటన లో.. పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తివేత రోజే రాయలసీమకు అసలైన పండుగ దినం అనీ, కనుక ఈశుభ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు రైతు సోదరులు పెద్ద ఎత్తున తరలి రావాలి అని విజ్ఞప్తి చేశారు.

# పాణ్యం నియోజవర్గంలో నూతన డిగ్రీ కళాశాల బిల్లింగ్ తక్షణమే నిర్మించాలి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఆగస్టు 10:
పాణ్యం నియోజకవర్గంలో నూతన డిగ్రీ కళాశాల బిల్లింగ్ తక్షణమే నిర్మించాలని పిడిఎస్యు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాణ్యం ఎమ్మార్వో మల్లికార్జున్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు రఫీ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్, జిల్లా నాయకులు బాలాజీ, సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో మౌనిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికి ఉచితంగా పాట పుస్తకాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో 439 ప్రభుత్వ, 131 ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులలో నూటికి 70 శాతం మంది %ాజ, ాా, దీజ%, మైనార్టీ విద్యార్థులేనని, ఈ కాలేజీల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ల్యాబ్, లైబ్రరీ, తరగతి గదుల కొరత, లెక్చరర్ల లేమి వంటి సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వలేమని చేతులెట్టేసిందని విమర్శించారు. ఇంటర్ బోర్డులో ఉన్న 126 కోట్లను నాడు నేడు పనులకు , జగనన్న ఆణిముత్యాలకు దారి మళ్ళించిన ప్రభుత్వం కేవలం 16 కోట్లతో ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వొచ్చని, కాని ప్రభుత్వానికి మాత్రం చేతులు రావడం లేదని అన్నారు. గత సంవత్సరం ప్రతిష్టాత్మకంగా 292 హై స్కూల్స్ లో తీసుకువచ్చిన హై స్కూల్ ప్లస్ (ఇంటర్) విద్య అట్టర్ ఫ్లాఫ్ అయ్యిందని అన్నారు. బుక్స్, ల్యాబ్, లెక్చరర్స్ లేక 70 శాతం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని అన్నారు. 100 హై స్కూల్ ప్లస్ లో జీరో శాతం వచ్చిందని అన్నారు. తక్షణమే పాణ్యం నియోజకవర్గంలో నూతన డిగ్రీ కళాశాల బిల్లింగ్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు, లేని పక్షంలో డిగ్రీ కళాశాల నూతన బిల్లింగ్ ఏర్పాటు చేసేంతవరకు దశలవార ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు రవి నాయక్ హరి వినయ్ కళాశాల విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు లైన్ వాసులకు పునరావసం కల్పించి ఖాళీ చేయించాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 10:
నంద్యాలలోని బొమ్మ సత్రం నుంచి నూనె పల్లెకు వెళ్లే ఫ్లైఓవర్ వరకు రోడ్డు పక్కన నివాసం ఉంటున్న దళిత పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివాసం కలరు ఎన్నో ఏళ్లుగా చుట్టుపక్కన పనులు చేసుకుంటూ రోడ్డు పక్కన నివాసం ఉంటున్న నిరుపేదలను బలవంతంగా కాళీ చేస్తే వారు ఎక్కడ ఉంటారని ఏమి తింటారని అధికారులను ప్రశ్నిస్తున్నాం అక్కడ ఉన్న చుట్టుపక్కల గల ఫ్యాక్టరీలలో పని చేసుకుంటూ జీవనోపాధి చేసుకుంటున్న వారిని బలవంతంగా కాళీ చెయిస్తె ఊరుకునే ప్రసక్తి లేదని గత యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ నంద్యాల సభలో మాట్లాడుతూ బొగ్గు లైన్ వాసులకు పునరావాసం కల్పించి ఖాళీ చేయించాలని అలాగె స్థానిక పార్లమెంట్ సభ్యుడు గట్టి ప్రోద్భావంతో రెవిన్యూ అధికారి వారిని ఖాళీ చేయించడానికి వెళ్లి నా సంగతి తెలిసిందే. ఎందుకంటే ఎంపీ గారి హాస్పిటల్ కు ఫోర్ వే రోడ్డు కావాలని ఎంపీ నిధుల నుండి కొన్ని కోట్లు నిధులు తెచ్చుకొని రోడ్డు వేయాలని స్థానికంగా ఎన్నో ఏళ్ల నుండి ఉన్న దళిత పేద బడుగు వర్గాలు ఎక్కువగా ఉన్నారని వారికి పునరావాసం కల్పించి ఖాళీ చేయించాలని అదే విషయాన్ని నంద్యాలతెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి బాధితులకుహామీ ఇవ్వడం జరిగింది.అక్కడ అధిక సంఖ్యలో పేద దళిత వర్గాల ప్రజలు ఉన్నారని ఓట్లు వేసాక ఒకమాట వేసిన తర్వాత ఒకమాట మాట్లాడడం వైసార్సీపీ నాయకులకు అలవాటు అయిపోయింది అని వారికి పునారావాసం కల్పించిన తర్వాతే వారిని కాళీ చేయడం జరుగుతుందని వారికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సిసెల్ అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్ అన్నారు.

# ఆళ్లగడ్డ తాలూకాలో తొలి బోనీ కొట్టిన తెలుగుదేశం పార్టీ.

### -తెలుగుదేశం పార్టీ మద్దతురాలు వట్టి కూటి భారతి గారు ఏక గ్రీవం

### -గుంపరమానుదిన్నె లో మరో సారి పట్టు నిలుపుకున్న కుందూరు మోహన్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్టు 10: ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలంలోని మండల పరిధిలోని గుంపరమానుదిన్నె గ్రామ 12 వ వార్డు అభ్యర్థిగా వట్టి కూటి భారతి గారు ఏక గ్రీవంగా ఎన్నిక అయ్యారు .మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు గ్రామంలోని 12 వ వార్డుకు భారతి గారు నామినేషన్ దాఖలు చేయగా అమే పై పోటీగా ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు గుంపుర మానుదిన్నె ఎంపీటీసీ కృష్ణ తులశమ్మ భర్త కుందూరు మోహన్ రెడ్డి మరోసారి పట్టు నిలుపుకున్నట్లు అయిందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.కుందూరు మోహన్ రెడ్డి (గ్రామ రెవెన్యూ అధికారి) తన సతీమణి అయినటువంటి కృష్ణ తులసిని ఎంపీటీసీ బరిలో నిలిపి సర్వత్ర ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకున్న విషయం విదితమే.
ఒకవైపు జగనన్న నవరత్నాలు, మరోవైపు అభివృద్ధి సంక్షేమ పథకాలు,అధికార పార్టీ హవ ఉండగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవడం అంటే నాడు సాహసంతో కూడుకున్న పని అని అందరూ అనుకున్నారు.
ప్రజాభిమానం ఎటు వైపు ఉందో తేట తెల్లం అయ్యే బలపరీక్ష గా జరిగిన ఉత్కంఠ పోరులో ఎంపీటీసీ స్థానాన్ని ఘనవిజయంతో కైవసం చేసుకున్న విషయం విధితమే.
తిరిగి రెండు సంవత్సరాల అనంతరం గ్రామంలోని 12వ వార్డుకు జరగాల్సిన ఎన్నికల్లో సైతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ముందుగా నామినేషన్ దాఖలు చేయించగా ఆమెకు పోటీగా ఎవరూ రాకపోవడం తో ఏకగ్రీవంగా తెలుగుదేశం అభ్యర్థి ఆళ్లగడ్డ తాలూకాలో తొలి బోని కొట్టినట్లు అయిందని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.
కుందూరు మోహన్ రెడ్డి తండ్రి గారి హయాం నుండి నేటి వరకు గ్రామ ప్రజలకు అండదండగా మంచికి మారుపేరుగా మానవతా దృక్పథంతో చేసిన సహాయ సహకారాలు నేటికీ ప్రజాభిమానం రూపంలో గ్రామ ప్రజల ఆశీస్సులు దీవెనలుగా మారాయి. కుందూరు ఫ్యామిలీ చేస్తున్న సహాయ సహకారాల కు కృతజ్ఞతగా తెలుగుదేశం పార్టీ వార్డు నెంబర్ అభ్యర్థి భారతి గారికి ఏకగ్రీవానికి సహకరించి గ్రామ ప్రజలు సైతం తమ అభిమానాన్ని చాటుకున్నారు.
తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ముందుగా నామినేషన్ దాఖలు చేసిన భారతికి పోటీగా నేడు సాయంత్రము వరకు ఎవరు నామినేషన్ దాఖలు చేయకపోవడం విశేషం.
ఈ సందర్భంగా తెలుగుదేశం అభ్యర్థి వట్టికూటి భారతి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కుందూరు మోహన్ రెడ్డి అయన సతీమణి గుంపురమానుదిన్నే గ్రామ ఎంపీటీసీ కుందూరు కృష్ణ తులసి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.




# రాష్ట్ర నాటక అకాడమీ చైర్మేన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రమీలా.



ఆంధ్ర ప్రగతి శింగనమల ఆగస్టు 10 :
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ నూతన చైర్మన్ గా ప్రమీలా తన పదవి బాధ్యతలను గురువారం రాష్ట్ర నాటక అకాడమీ సీఈఓ మల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీకరించినట్లు తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ రజత్ భార్గవ్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని ప్రమీలా తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రమీలా మాట్లాడుతూ తనకు రాష్ట్రక నాటక అకాడమీ చైర్మన్ గా పదవి బాధ్యతలు అందించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ,సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి మరియు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డికి మరియు అనంతపురం డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డిలకు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఆగస్టు 10:
మండలంలోని ఆలమూరు, నరసాపురం ,రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలనదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలమూరు ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలు ,అంగన్వాడి కేంద్రాలలో 5746 మంది విద్యార్థులకు గాను 5642 మందికి నులిపురుగుల నిర్మూలన కోసము ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగిందని డాక్టర్ అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మిగిలిన విద్యార్థులకు ఈనెల 17వ తేదీ వరకు మాత్రలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి,సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 17 63 మంది చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్టు డాక్టర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ బాబయ్య, సూపర్వైజర్ భూలక్ష్మి, హెల్త్ సిబ్బంది సల్మా, రాములమ్మ ,రహీం, నిరీక్షణ తదితరులు పాల్గొన్నారు. అలాగే రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రండాక్టర్ శ్రావణి మరియు సిబ్బంది జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మోడల్ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ మాట్లాడుతూ పిల్లలు నులిపురుగుల బారిన పడడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మీద ఎదుగుదల అభివృద్ధి మీద తీవ్రమైన ప్రభావం పడుతుందని, ముఖ్యంగా పోషకాహార లోపం ఏర్పడుతుందని, ఎందుకంటే మనిషికి అవసరమైన పోషక పదార్థాలను నులిపురుగులు తీసుకుంటాయని తెలిపారు. అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ ను నియంత్రించడానికి, అడ్డుకోవడానికి అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. 1-19 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరు ఈ మాత్రలను వేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్,కిరణ్ కుమార్,ఖలీల్, సుధాకర్ బాబు తదితరులు ఉపాధ్యాయ బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యం వంతమైన సమాజం కోసం నులిపురుగులను నిర్మూలించండి.

**-ఎం.పీ.పీ మహమ్మద్ నాయక్ వసీం .**

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 10:
పదవ తేదీ ఆగస్టు 2023 స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు ఈరోజు నిర్వహిస్తున్న జాతీయ పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ఎంపీపీ మహమ్మద్ వసీం మరియు ఎం.డి.ఓ సుబ్రహ్మణ్యం గారు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు భోజన విరామ సమయంలో వేయించి ప్రారంభించారు.
తదనంతరమునులిపురుగుల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఎంపీపీ వసీం మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన నవ- యువ సమాజం కొరకు ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మరియు వంద శాతం డీవార్మింగ్ చేయించాలనితెలిపారు. మండల అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం గారు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యంగా హ్యాండ్ వాష్ గురించి అవగాహన కలిగిఉండాలని తెలిపారు.తదనంతరము మండల వైద్యాధికారి విజయ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్ర పరిధిలో 5130 మంది 1-19 సంవత్సరాలు పిల్లలు మరియు విద్యార్థులకు 29 అంగన్వాడి సెంటర్లు మరియు 28పాఠశాలలు మరియు కళాశాలలోని విద్యార్థులకు మరియు బడి బయట విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిస్సయిన విద్యార్థులకు ఈనెల 17వ తేదీన మాప్-అప్ నిర్వహించి 100% డీ వార్మింగ్ చేయించాలని తెలిపారు.

మట్టి ద్వారా సంక్రమించే ఈ పురుగుల వలన రక్తహీనత పోషకాహార లోపము ఏకాగ్రత లోపించడము,చురుకుదనము లోపించడం లాంటి అస్వస్థతలుఏర్పడుతాయని ఆల్బెండజోల్ తీసుకోవడంవల్లఎలాంటిదుష్పరిణామాలుజరగవనిని రభ్యంతరంగా అందరూ విద్యార్థులు ఖచ్చితంగా తీసుకోవాలని ఏదైనా అస్వస్థతపడితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని సిబ్బందితో గాని సంప్రదించాలన్నారు.
అపరిశుభ్రతతోనే పురుగులు పొట్టలో చేరతాయని పొట్టలో దర్జాగా మనం తీసుకున్న ఆహారం లోని పోషకాలను తినేస్తాయని తెలిపారు.
పిల్లలు మట్టిలో ఆడుకుని చేతులు సరిగా శుభ్రం చేసుకోకుండా ఆహార పదార్థాలను తీసుకోవడం వలన మట్టి ద్వారా కడుపులోనికి చేరి నులిపురుగులసంక్రమిస్తాయని మరియు మలం పైన వాలిన ఈగలు తినే ఆహార పదార్థాల పైన వాలిగుడ్లను పెట్టి కలుషితమైన ఆహారం తీసుకోవడం వల్ల, పెరిగిన గోళ్ళలోయిరుక్కునిపోయిన మట్టివలన ,గోళు కత్తిరించకపోకపోవడం వలన ఆహారం తీసుకున్నప్పుడు గోళ్ళలో చిక్కుకున్న గుడ్లు నోటి ద్వారా ఆహారంతో తీసుకున్నప్పుడుకడుపులోనికి చేరి నులిపురుగులు వ్యాపిస్తాయని తెలిపారు. ఈ పురుగులుమగవాళ్ళలో మలద్వారం దగ్గర చేరి దురదను కలిగిస్తాయని ఆడవాళ్ళలోయోనిదగ్గర చేరి తెల్లబట్ట మరియు దురదను కలిగిస్తాయని ఇవి మలద్వారం ద్వారా విసర్జించినప్పుడు తెల్లని దారపు



పోగుల వలె కనిపిస్తాయి. పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకున్న తర్వాత మలం ద్వారాబయటికిపడిపోతాయని తెలిపారు. గడ్డి బురద లాంటివాటిలో ఆడేటప్పుడు పిల్లల చేతులకు అంటిన మట్టిని శుభ్రం చేసుకుని ఆహారం భుజించాలని పిల్లలకు తెలియజేయాలి మరియు పిల్లలు కాళ్లకు చెప్పులు ధరించాలనితెలియజేశారుఆరు నెలలకు ఒకసారి రెండు సంవత్సరాల లోపు పిల్లలైతే అర్ధమాత్ర రెండు నుండి 19 సంవత్సరాల పిల్లలు అయితే ఒక పూర్తి మాత్ర తీసుకుంటే నులిపురుగుల నివారణ సాధ్యమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలోవైద్యాధికారికావ్య,పాఠశాలప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలకు సన్నబియ్యం

## - అక్రమాలు నిరోధించేలా చర్యలు

నిజామాబాద్,ఆగస్ట్10 :
రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించడంలో భాగంగా సన్నబియ్యం సరఫరా చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ బియ్యం దారిమళ్లుతున్నట్టు అధికారులు గుర్తించారు. దీంతో పౌరసరఫరాల శాఖ సన్నబియ్యం వినియోగంలో అక్రమాలను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లేదా,వార్డెన్, డిప్యూటీ వార్డెన్లు బియ్యం సరఫరా అవుతున్న ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వేలిముద్ర వేస్తేనే సన్నబియ్యం విడుదలయ్యేలా నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ వెబ్సైట్ అభివృద్ధి చేసింది. వేలాదిమంది విద్యార్థులు ఈ విద్యాసంవత్సరం ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. వారి వివరాలు సంబంధిత ఉపాధ్యాయులు వెబ్సైట్లో నమోదు చేసుకున్నారు. ఆగస్టు నుంచి నూతన విధానం సైతం అమలులోకి వచ్చినట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని ఆశ్రమ పాఠశాలలు ఆన్లైన్ విధానం ద్వారా సన్నబియ్యం తీసుకెళ్తున్నారు. జిల్లాలో ఆశ్రమ పాఠశాలలు ఆన్లైన్లో నమోదు చేసుకుంటేనే సన్నబియ్యం అందుతాయి. ఇప్పటికే రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ యంత్రాలను ఉపయోగించి కార్డుదారుల వేలిముద్రలు వేసిన తర్వాతే బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదే విధానాన్ని ఆశ్రమ పాఠశాలలకు వర్తింపజేస్తున్నారు. ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లేదా వార్డెన్, డిప్యూటీ వార్డెన్లు వారి వేలిముద్రలను ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద పెడితేనే బియ్యం సరఫరా చేయనున్నారు. నెలలో ఎంతబియ్యం పాఠశాలకు కేటాయించాలనేది ఆన్లైన్లోనే లెక్క తేలుతుంది. అటోమెటిక్గా ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, నిల్వ ఉన్న బియ్యం
ఆధారంగా మరుసటి నెలకు కావాల్సిన బియ్యం కేటాయింపులు ఖరారు అవుతుంది. ఆశ్రమ పాఠశాలలకు అక్కడి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సన్నబియ్యం కేటాయిస్తారు.

# యువ ఓటర్లపైనే బిజెపి ప్రధాన దృష్టి

## - జాతీయ భావాలతో ఆకట్టుకునేలా కార్యాచరణ

హైదరాబాద్,ఆగస్ట్10( ):
బండి సంజయ్ను అధ్యక్ష పదవి నుంచి మార్చాక బిజెపిలో కొంత ఊపు తగ్గింది. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా ఇంకా కొనసాగుతున్నందన ఆయన అటు కేందంరంలోనూ..ఇటు రాష్ట్రంలోనూ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇదే క్రమంలో తెలంగాణలో పార్టీ పటిష్టతపైనా పెద్దలతో చర్చిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఓట్ల వేసేది ఎక్కువగా యువతేనని బీజేపీ భావిస్తోంది. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని, ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.అందుకే యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను నిర్వహించాలని బీజేపీ అధిష్టానం రోడ్ మ్యాప్ ఇచ్చినట్లుగా తెలస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో చాపకింద నీరులా విస్తరించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. స్వాతంత్య దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అమరవీరుల స్మరణార్థం దేశ వ్యాప్తంగా మేరా మిట్టి - మేరా దేశ్ కార్యక్రమంతోపాటు ఆగస్టు 14న భారతదేశ విభజనను నిరసిస్తూ దేశ విభజన గాయాల సంస్మరణ దిన్ను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించింది. మేరామిట్టి- మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో ఆగస్టు 15 వరకు వరుస కార్యక్రమాలను బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్వహించనుంది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఇద్దరేసి కో.ఆర్డినేటర్లను నియమించింది. ఇప్పటికే ఈ కార్యక్రమ నిర్వహణపై రాష్ట్ర స్థాయిలో కిషన్రెడ్డి అధ్యక్షతన వర్క్షాప్ కూడా జరిగింది. ఇప్పటికే ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలా సైలెంట్ గా ప్రచారం చేస్తుందో అలా తెలంగాణలోనూ కార్యచరణ ప్రారంభించింది. అయిదు దశల్లో పోలింగ్ బూత్స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ఎ÷-లాన్ చేసుకుంటున్నారు. మఖ్యంగా స్వాతంత్య్ర ఉద్యమన్ని ఓన్ చేసుకునే ఎ÷-లాన్ చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామానికి వెళ్లి జాతీయ జెండాలను ఎగురవేయడం, దేశ విభజన సమయంలో చోటు చేసుకున్న మారణకాండపై ప్రచారం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫీల్మ్లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శనకు ఉంచనున్నారు. సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ ఎ÷-లాన్ చేసిందని అంటున్నారు. ఇది వర్కవుట్ అయితే సైలెంట్ ఓట్ల సునామీ ఉంటుందని బీజేపీ వర్గాలు నమ్మకంతో ఉన్నాయి.

# భవిష్యత్ గురించి ప్రణాళిక అవసరం

ఆధ్యాత్మికం
తిరుమల,ఆగస్ట్10(ఆర్ఎన్ఎ): జీవితంలో ప్రణాళిక అవసరం. ప్రణాళికాబద్ధంగా జీవితాన్ని విభజించుకుని సాగాలి. ఈ క్రమంలో భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలా మందికి ఉండదు. ఎందుకంటే మనం వర్తమానానికి బందీలం. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించే దానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి.సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న
ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!

## సంపాదకీయం

గురువారం 10-8-2023

# పార్లమెంట్ సీట్లు పెంచేదెప్పుడు !

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చింది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగుతున్నాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మణిపూర్పై ఈ సమావేశాల్లో పెద్దగా చర్చ జరగలేదు. అయితే ఇంకా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్ర మాలు సాగాలి. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. దేశహితం కోసం కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంది. అనేక కీలక బిల్లులకు ఆమోదం లభించింది. ఇకపోతే ప్రపంచమే ఆశ్చర్యపోయేలా..భారత ప్రజలు ఔరా అనిపంచు కునేలా ట్రిపుల్ తలాక్ బిల్లుతో పాటు ఆర్టికల్ 370కి మంగళం పాడించింది. నిజంగా భారతదేశ చరిత్రలో ఇదో కీలక మలుపు. ఇంతకాలం మూసపద్ధతుల్లో సాగుతున్న పాలనను భిన్నంగా ముందుకు తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మరిన్ని నిర్ణయాల కోసం ఇప్పుడు ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఒకటి పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం...రెండోది మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును ఆమోదించడం. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యవశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్నే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచు కోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 130కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్ల జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించాలి. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడమే మంచిది. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి అసమానతలను చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటు లో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రబావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. దేశంలో స్వాతంత్యోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఇవన్నీ చర్చిస్తే మంచింది. అలాగే మహిళల ప్రాతనిధ్యం పెంచే మహిళా బిల్లును కూడా ఆమోదింప చేయడం ద్వారా వారికి స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఇవ్వాలి. 370 ఆర్టికల్ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. ఇంతకాలం పార్లమెంటులో సంపూర్ణ మెజార్టీ ఉన్నా ఇలాంటి నిర్ణయాలపై చర్చ చేయడం లేదు. మహిళా బిల్లును గట్టెక్కించడంలో కనీసం ప్రస్తావన కూడా జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన
తొలినాళ్లలోనే మహిళాబిల్లు గట్టెక్కుతుందని అంతా ఆశించారు. ఈ దశలో బిజెపి మాత్రమే మహిళా బిల్లును తీసుకుని వస్తుందన్న భరోసా ఇప్పుడు మహిళ్లో వ్యక్తం అవుతోంది. మహిళా బిల్లును ఆమోదించక పోవడం,దాని గురించి ప్రస్తావించకపోవడం ఓ రకంగా రాజకీయ పార్టీల వైఫల్యంగానే చూడాలి. ఎన్నో ఆదర్శాలు వల్లించిన పార్టీలు, వాటి నేతలు ఈ విషయంలో ఘోర వైపల్యాన్ని ప్రదర్శించాయి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా గత రెండు దశాబ్దాలుగా మహిళా బిల్లు మాత్రం గట్టెక్కలేకపోతోంది. లోక్సభలో సంపూర్ణ మెజార్టీ ఉన్నందున మోడీప్రభుత్వం దీనిని ముందుకు తీసుకునివచ్చే ప్రయత్నం చేయాల్సి ఉంది. మహిళాబిల్లుతో పాటు గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదరశ్ రాజకీయాలకు శ్రీకారం చుట్టాలి. మహిళా సమానత్వమే సమాజానికి హితం అని చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్ళాలి. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. చట్టసభల్లో మూడోవంతు రిజర్వేషన్లు ఎవరి దయాధర్మంగానో కాకుండా హుక్కుగా, సగౌరవంగా లభించాల్సి ఉంది. మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించినప్పుడే సామాజిక ప్రగతి సాధ్య పడుతుంది. ఏకాభిప్రాయ సాధన,ఉపకోటా పేరిట ఇంతకాలం రాజకీయం చేస్తూ వచ్చారు. మహిళా బిల్లుకు లోక్సభలో మద్దతు పలికే పార్టీల్ని కూడగట్టే యత్నాలను చేయాలి. ఇలా అనేకానేక నిర్ణయాలు ముందుకు రావడం లేదు. మరో పది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగబోతున్న వేళ కీలక నిర్ణయాలపై చర్చకు పూనుకోవాల్సి ఉంది.